డిటెక్టివ్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

**"ఈ రోజే నేను మా వూరు వెళ్తున్నా! ఇంట్లో వాళ్ళతో మాట్లాడి. వ్యవహారం సెటిల్ చేసు కొచ్చేస్తాను" ఫోన్‌లో అవతలివైపు నుంచి హర్షవర్ధన్ స్వరం సంతోషంతో ధ్వనించింది.**

రిసీవర్ పట్టుకొని, ఒక్క క్షణం నిశ్చలంగా వుండిపోయింది నాగిని. "చెప్పాలి, చెప్పెయ్యాలి! ఇప్పుడే... తన గత జీవితం గూర్చి చెప్పెయ్యటం మంచిది" మనసు మూలల నుంచి సతాయిస్తోంది.

# చిక్కుముళ్ళు

## 'విపంచి'



"ఏం నాగినీ, మాట్లాడవు?" హర్షవర్ధన్ మాటలకి తేరు కొంది నాగిని. "ఓ.కే. డియర్! విష్‌యూ ఆల్ సక్సెస్" ఉత్సాహాన్ని గొంతులోకి తెచ్చుకొని చెప్పింది.

"థాంక్యూ! వూరు నుంచి రాగానే కలుస్తాను" చెప్పి. ఫోన్ పెట్టేశాడు హర్షవర్ధన్. ఎదురింటివాళ్ళకి 'థాంక్స్' చెప్పి వెను దిరిగింది.

ఇంట్లోకి వచ్చి రాగానే ఆలోచనల్లో మునిగిపోయింది నాగిని. 'హర్షవర్ధన్ తనని మనసారా ప్రేమించాడు. అతనికి నిజం చెప్పకుండా ఇన్నాళ్ళూ దాచింది. ఏదో రోజు బయటపెట్టక తప్పదు' నిట్టూర్చింది. పెట్టె అడుగున దాచిన ఫోటో తీసింది. రెండు కన్నీటిబొట్లు జలజలా ఆ ఫోటో మీదరాలాయి. ఆ ఫోటోని మృదువుగా ముద్దిడి. గుండెలకి హత్తుకొంది.

కాలింగ్ బజర్ మ్రోగి. ఆమె ఆలోచనలకు అంతరాయాన్ని కలిగించింది.

హర్షవర్ధనేమో అనుకుంటూ వెళ్ళి తలుపు తెరిచింది. గుమ్మంలో నిలబడ్డ వ్యక్తిని చూసేసరికి ఒక్కసారిగా గుండె కొట్టుకోవడం ఆగిపోయి, రెట్టింపువేగంతో కొట్టుకోవటం ప్రారంభించింది. "నువ్వు.... మీరు" నాగిని గొంతు తడబడింది.

ముప్ఫయ్యేళ్ళ రాజమల్లు చిన్నగా నవ్వాడు. "మర్చిపోయావా నాగినీ?" సూటిగా ఆమెకేసి చూస్తూ అడిగాడు.

'ఎలా మర్చిపోగలను అతడ్ని? ఏ వ్యక్తి కారణంగా కన్నతండ్రికి దూరమైందో. ఎవరివల్ల ఒంటరి జీవితాన్ని గడప వలసివచ్చిందో....ఆ రాజమల్లుని....అయిదేళ్ళ తర్వాత....మళ్ళీ యిప్పుడు....'

"క్షమించు నాగినీ! అప్పుడు గత్యంతరంలేని పరిస్థితుల్లో ....ఇన్నాళ్ళుగా నీ గురించి అన్వేషిస్తే ఈనాటికి కన్పించావు!" ప్రేమ పూరితమైన స్వరంతో అన్నాడు రాజమల్లు.

ఆశ్చర్యంనుంచి బయటపడి. "లోపలికి రా!" ఆహ్వానించింది. ఆమెని అనుసరిస్తూ. లోపల్లోపల గొణుక్కున్నాడు రాజమల్లు. "ఇంకో మూడు రోజుల్లో...." ఆ గొణుగుడు విని. అడిగింది నాగిని. "ఏమిటి?"

"ఏమీ లేదు" నవ్వుతూ చెప్పాడు రాజమల్లు. ఆ నవ్వులో ఎన్నో అర్థాలు అస్పష్టంగా.

* * *

'గాలిలో తేలటమంటే యిదే కాబోలు!' చకచకా నడుస్తూ అనుకున్నాడు హర్షవర్ధన్. ఉరకలు పరుగులతో పరిగెడుతుంది. అతని హృదయం. హర్షవర్ధన్‌కి అతని ఇంట్లోవాళ్ళ నుండి 'గ్రీన్ సిగ్నల్' లభించింది. ఆ 'గ్రీన్ సిగ్నల్' అతనిలో హుషారు నెలకొల్పింది.

"ఫ్రెండ్స్ కోసమని 'డింకన్ అండ్ లింకన్' కంపెనీకి వెళ్ళి, నాగినిని తొలిసారిగా కలుసుకున్న క్షణం గుర్తుకొచ్చింది హర్షవర్ధన్‌కి. ఆ క్షణం నుంచి ఇప్పటి వరకూ 'నాగిని'ని విడిచి వుండలేదు. కొన్ని వదుల సాయంత్రాలు తనతో సన్నిహితంగా గడిపిన నాగిని.... వర్షం కురిసిన ఓ రోజు.... వయసిచ్చిన వత్తాసుతో. సందర్భం ఎగదోసిన ఉద్రేక జ్వాలల్లో తన పరిష్వంగంలో వొదిగిపోయి. తమ మధ్య వున్న సరిహద్దు చెరిపేసి సాన్నిహిత్యం పెంచిన నాగిని.... అతి త్వరలో తన అర్థాంగి ' అనుకుంటుంటే ప్రపంచంలోని ఆనందమంతా పాదాక్రాంతమైనంత మహానందం కలిగింది హర్షవర్ధన్‌కి.

నాగిని యిల్లు దగ్గరపడింది. అతని అడుగులు కూడా వేగంగా పడ్డాయి. తలుపు తట్టబోయి చప్పున ఆగిపోయాడు. లోపలి నుంచి గంభీరమైన గొంతు విన్పించింది. ఆ గొంతు అంటుంది "నాగినీ! ఇవ్వాళ రాత్రికే....సిద్ధంగా ఉండు!!"

విసురుగా ముందు తలుపు తెరుచుకొని. బయటికి వచ్చాడు రాజమల్లు గుమ్మం దగ్గర శిలా విగ్రహంలా నిలబడిన హర్షవర్ధన్‌కేసి కొంచెం ఆసక్తితో. పటిపట్టిచూస్తూ. వెళ్ళిపోయాడతను.

ఏమీ అర్థంకాలేదు హర్షవర్ధన్‌కి 'ఎవరితను?!' అన్న సందేహం అతనిలో పొడసూపింది. అతని సందేహాన్ని మరి కొద్ది సేపటికే తీర్చింది నాగిని.


అద్దులేని ఉత్సాహంతో. తన ప్రయాణ విశేషాలను చెప్పబోతున్న హర్షవర్ధన్‌కి అడ్డుపడింది నాగిని. "హర్షవర్ధన్! నువ్వేం అనుకోవ్వగా ...నేను .. నిన్ను పెళ్ళి చేసుకోలేను కారణాంతరాల వల్ల ." ఒక క్షణమాగి. తిరిగి చెప్పింది. "నేనూ నిన్ను ప్రేమించాను- పెళ్ళాడేదాన్ని కూడా . ఆ రాజమల్లు రాకపోతే నేనిన్నాళ్ళుగా నీ దగ్గర ఓ నిజాన్ని దాచాను. ఆ నిజం విషయమై నీకు చెప్పాలా వద్దా అని సతమతమయ్యాను."

వింటున్న హర్షవర్ధన్ వులిక్కిపడ్డాడు. "నాగినీ!" విపరీతమైన క్రోధావేశాలతో వణికిపోతూ అరిచాడు.

వాళ్ళ సంభాషణ బయటినుంచి దొంగ చాటుగా వింటున్న ఆకారం వులిక్కిపడింది.

నాగిని ఏ మాత్రం వులిక్కిపడలేదు. ఆమె అందమైన పెదవులపై చిరునవ్వు చెక్కుచెదరలేదు.

"రాక్షసీ! నువ్వు నాకు దక్కనప్పుడు నేనింకా బ్రతికి నివ్వసు.నిన్ను చంపి నేను ఛస్తాను" ఆవేశంతో వణికిపోయాడు హర్షవర్ధన్ చిన్న చిన్న విషయాలకే రెచ్చిపోయే అతను ఈ సంఘటనను సహించలేకపోయాడు.




చేతి వ్రేళ్ళు నాగిని మెడచుట్టూ వేశాడు. పెకను పెకనుకి బిగుసుకుపోతున్నాయి హర్షవర్ధన్ పటిష్టమైన వ్రేళ్ళు. ఆ పట్టు విడిపించుకోవటం కష్టమైపోయింది నాగినికి! "హర్షా!" వారించబోయింది పిలుపు బయటి రాలేదు. చిన్న మూలుగు మాత్రమే బయటికి వచ్చింది. ఊపిరి అందటంలేదు.

ఉన్నట్టుండి ముందు గది తలుపు తెరుచుకుంది. బూట్ల చప్పుడు విన్పించింది ఎదురింటి వాళ్ళబ్బాయి పదేళ్ళ గోపి అక్కడకొచ్చి. ఆ దృశ్యాన్ని చూసి. తెల్లబోయాడు "ఆంటీ!" ఆత్రుతగా అరిచాడు.

చటుక్కున చేతి వ్రేళ్ళు నాగిని మెడ నుంచి తీసేశాడు హర్షవర్ధన్. నాగిని మెడ ప్రాంతం ఇనపకడ్డీతో కాల్చబడ్డట్లు ఎర్రగా కందిపోయింది. అరచేత్తో మెడ నిముఋకుంది. "అంత ఆవేశం పనికిరాదు హర్షా." చిన్నగా అన్నది.

"హర్షవర్ధన్‌కేసి భయం భయంగా చూస్తున్న పదేళ్ళ గోపి. నాగిని వైపు తిరిగి. కంపిస్తున్న స్వరంతో చెప్పాడు. "నీకు ఫోన్‌కాల్ వచ్చింది ఆంటీ!"

లేచి. వెళ్ళింది నాగిని ఓ రెండు నిమిషాలపాటు ఆ గదిలో అలాగే నిలబడిపోయాడు హర్షవర్ధన్ ఏం చెయ్యాలో పాలుపోక. ఆ తర్వాత తలుపు దగ్గరకేసి బయటికొచ్చాడు. "బహుశా ఆ ఫోన్‌కాల్ ఆ రాజమల్లుగాడి దగ్గర్నుంచే వచ్చి వుంటుంది. ఆడదంటే ఆటుకానేది. నిజమే! నాగిని ... నాగిని!!" పళ్ళు పటపటా కొరికాడు హర్షవర్ధన్.

(అతను మరో అయిదు నిమిషాలు అక్కడే వుంటే. నాగిని కథంతా తెలిసే వుండేది. అంత దారుణంగా నాగిని ప్రమాదానికి గురయ్యేదే కాదు )

హర్షవర్ధన్ సందుమలుపు తిరిగాడు. అతడి గురించే సందు చివర ఓపిగ్గా ఎదురు చూస్తున్న వ్యక్తి అతడ్ని అనుసరించాడు.

* * *

"నో! అలా జరగటానికి వీల్లేదు" తనెక్కడుందో ఒక్క పెకను మర్చిపోయి. అరిచింది నాగిని.

విచిత్రంగా చూసింది గోపీవాళ్ళ అమ్మ.

"అలాగే! అలాగే! హి ఈజ్ మై లైఫ్ ...లైఫ్" దుఃఖపు జీర నాగిని స్వరంలో వ్యక్తపడుతూంది.

"అందుకే నువ్వు చావాలి! నీ 'ప్రాణం' రక్షింపబడాలంటే యూ మస్ట్ డై! ఉరేసుకుంటావో. కిరసనాయిల్ పోసుకుని. కాల్చుకుంటావో. కత్తిపీటపెట్టి పీక కోసుకుంటావో నాకనవసరం. కాని సరిగ్గా పదకొండు గంటలకల్లా నీ ఆత్మహత్య వార్త నాకం

దాలి. అందుకొన్న మరుక్షణం — నీ 'ప్రాణం' విడుదల చేయబడుతుంది" నవ్వింది అవతలి కంఠం.

ముచ్చెమటలు పట్టాయి నాగిని శరీరానికి. చిత్రమైన దారుణాతిదారుణమైన రాంసమ్! తను చస్తే ఏమిటి వారికి ప్రతిఫలం?! "మీరు చెప్పినట్లు తప్పకుండా చేస్తారా?" విడిచిపెట్టేస్తారా అన్న ఆశ ధ్వనించింది నాగిని ప్రశ్నలో.

"ష్యూర్, ష్యూర్! నీ వాచాలత్వమే మాకు కావాలి. గుడ్ బై" ఫోన్ పెట్టేశారు.

ఫోన్ పెట్టి, ఇంటికొచ్చేసింది నాగిని. హర్షవర్ధన్ ఆమె కాక్షణాన గుర్తుకు రాలేదు. విపరీతమైన దుఃఖం, ఏమీ చెయ్యలేని నిస్సహాయత! తనకు ప్రాణాతి ప్రాణమైన.... ఎలా రక్షించుకోవడం?" · ఆలోచిస్తూంది నాగిని చప్పున ఆమెకి ఆలోచన స్ఫురించింది. ఆ ఆలోచన వచ్చిన తక్షణం బయటికి బయల్దేరింది.

* * *

"మంచి పదునైన కత్తి కావాలి!" అన్ని రకాల వస్తువులు విక్రయించే ఆ షాపులో అడిగాడు హర్షవర్ధన్

"పన్నెండంగుళాల కత్తి సార్! ఇలా మీటితే అలా తెగిపోయేటంతటి పదును" హుషారుగా చెప్పాడు నటరాజనే కుర్రాడు.

కత్తి కొనుక్కొని, వెళ్ళిపోయాడు హర్షవర్ధన్. అతనలా వెళ్ళగానే ఓ వ్యక్తి లోపలికొచ్చాడు "అతనికిచ్చిన కత్తిలాంటిదే ఓ కత్తి కావాలి!"

ఆశ్చర్యంగా చూసి, అతనడిగిన కత్తి యిచ్చాడు నటరాజు. ఓ అయిదు నిమిషాల తర్వాత — తనతోబాటు అదే షాపులో పని చేసే మురారితో అన్నాడు నటరాజు. "తమాషాగా లేదూ?"

"ఏమిటి?"

"ఒకేరకం కత్తి అయిదు నిమిషాల్లో అయిదు అమ్ముడుపోవటం!"

"నిజంగా తమాషాయే!" చెప్పాడు మురారి.

అప్పుడు సమయం ఆరు గంటలు! నాగిని హత్యకు శ్రీకారం చుట్టబడింది.


## 2

"డామిట్! ప్రమాదం ఏర్పడేలా వుంది." గొణుక్కుంది. 'కిడ్నాపర్' ఆకారం. "ఎందుకైనా మంచిది. ఓ మనిషి సాయం అవసరం తన వస్తువు తనకి కాకుండా చేస్తుందనే ఆవేశంతో యిందులోకి దిగిందికాని.... ఇంకో అరగంటచూసి, మళ్ళీ నాగినికి ఫోన్‌చేసి ఇంకాస్త తీవ్రంగా బెదిరించాలి." ఆ ఆకారం ఆలోచనలకు అడ్డుపడుతూ, లోపలినుంచి ఏడుపు వినిపించింది. (మనిషి సాయం కావాలని తప్పుగా ఆలోచించింది. ప్రతిఫలం కూడా దారుణంగానే అనుభవించింది.)

* * *

"ఇలా చేస్తుందనుకోలేదు నాగినీ!" తనకు తానే చెప్పుకుంటున్నట్లుగా అనుకున్నాడు హర్షవర్ధన్. ఆవేశంతో కత్తి అయితే కొన్నాడుగాని. దాని నుపయోగించే దమ్ములు లేవు. బృందావన్ బార్‌లోకిపోయి బ్రాందీ ఆర్డరిచ్చాడు. నాగిని చేసిన గాయాన్ని మర్చిపోవటానికో, ఆమెని హత్యచేయటానికి కావలసిన ధైర్యాన్ని తెచ్చుకోవటానికో అతనికే తెలియదు. అరడజను పెగ్గులు పుచ్చుకునేసరికి, నిషా తలకెక్కింది "నాగినీ! యూ డర్టీ ఛీటర్!! ఐ విల్ కిల్ యూ!" గొణుగుళ్ళతో ప్రారంభమైనది కేకల రూపంలోకి మారింది.

దాన్ని విన్నవారు చాలా మందివున్నారు. అందులో రాజ




మల్లు ఒకడు "లోపల హర్షవర్ధన్ అని నీలం రంగు ప్యాంటు, పూదారంగు చొక్కా వేసుకున్నతను వున్నాడు. బాగా తాగున్నాడు అతడ్ని క్షేమంగా అతడింటికి చేర్చాల్సిన బాధ్యతనీదే!" రిక్షా గంగులు చేతికి అయిదు రూపాయల నోటిస్తూ, చెప్పాడు రాజమల్లు. అతని వుద్దేశం వేరు — హర్షవర్ధన్ ఏమాత్రం తొందరపడినా, మొత్తం తల్లక్రిందులవుతుంది. అందుకే ఈ ముందు జాగ్రత్త!

అలాగేనన్నట్లు తలవూపాడు రిక్షా గంగులు.

* * *

నాగినికి ఫోన్ చెయ్యడానికి ప్రయత్నించాడు రాజమల్లు. కాని నాగిని యింటివద్ద లేదని అతనికి తెలిసింది. ఫోన్ పెడేస్తూ, యథాలాపంగా, టెలిఫోన్ బూత్ అద్దాలగుండా బయటికి చూశాడు. ఒక్కక్షణం అతనిలో రక్తప్రసరణం ఆగిపోయింది. తనున్న టెలిఫోన్ బూత్ మీద బాంబింగ్ చెయ్యబడ్డట్లు ఫీలయ్యాడు. "ఆఖరిక్షణంలో ఈ రాక్షసి. రంగప్రవేశం చేస్తుందనుకోలేదు! ఎలా వచ్చిందని ఆలోచించడం కాలాన్ని వ్యర్థపర్చడమే! తన జాడ 'దానికి' అందనివ్వకుండా — నాగిని'ని...." శరవేగంతో ఆలోచించసాగాడు. కాకతాళీయంగా 'ఆమె'ను చూడటం అతనికి మున్ముందు మేలే చేసింది

* * * *

నేమ్‌ప్లేట్‌వైపు చూసింది నాగిని. "ప్రయివేట్ డిటెక్టివ్స్ ప్రహ్లాద్ అండ్ నమశ్శివాయ" అన్న అక్షరాలు తళతళా మెరుస్తున్నాయి.

లోపలికి అడుగుబెట్టి, ఆ గదినంతటిని పరీక్షగా కలయజూసింది నాగిని. రకరకాల హంగు-ఆర్భాటాలతో వుంది. ఆ గదిలో ఒకేఒక్కతను పొడుగాటి టేబిల్ ముందున్న రెండు కుషన్ ఛైర్స్‌లో ఓ కుర్చీలో కూర్చుని వున్నాడు.

అతను కనుబొమలు ముడివేసి, సీరియస్‌గా ఏదో ఆలోచిస్తున్నాడు. అడుగుల చప్పుడుకి నాగిని వైపు తిరిగి, అన్నాడతను. "కమిన్, నేనే డిటెక్టివ్ నమశ్శివాయని. మీకొచ్చిన కష్టమేమిటో చెప్పండి".

నాగిని వివరంగా అంతా చెప్పింది తల పంకించాడు, ఆ నమశ్శివాయ అనే అతను. "ఓ కే! షేం కేస్ టేకప్ చేశాము. ఈ క్షణం నుంచి పరిశోధన ప్రారంభిస్తాము. పదకొండు గంటలకల్లా కేస్ సాల్వ్ చేయబడుతుంది. లొంగిరపడి, ఆత్మహత్య గట్రా చేసుకోకండి?"

నాగిని ఆనందంతో వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిన మరు

క్షణం ఏదో పనిమీద బయటికి వెళ్ళిన సెక్రటరీ కమ్ టైపిస్ట్ ప్రియంవద లోపలికి అడుగుపెట్టింది. బాస్ సీట్లో కూర్చుని. సీరియస్‌గా వ్రాసుకుంటున్న రచయిత చిదంబరం కనిపించాడామెకు "హలో. రైటర్‌గారూ! ఏమిటీ కథ!" వ్రష్లోద్. నవ్వుకోవాయ లేరు" వలకరింపుగా నవ్వి చెప్పింది.

"సర్లే వాళ్ళని తర్వాత కలుస్తాను" అంటూ కాగితాలు తీసుకుని కుర్చీలో నుండి లేచాడు. ముందడుగేసి ఏదో గుర్తుకొచ్చినట్లుగా ప్రియంవదవైపు తిరిగి చెప్పాడు చిదంబరం. ఇందాకే ఓ కేసొచ్చింది. అబ్బో... అంత అద్భుతమైనది నేనెప్పుడూ వినలేదు. అవతల డిటెక్టివ్ కథల పోటీ గడువు తేదీ దగ్గరపడింది ఎలారా అనుకొంటున్నా. భలే థీమ్ దొరికిందిలే! "చస్తేనే బ్రతుకుతావ్!" రేపు వ్రాసి. పట్టుకొచ్చి. వినిపిస్తా! సిద్ధంగా వుండు" 'వార్నింగ్' పడేసి. వెళ్ళిపోయాడు చిదంబరం

తెల్లబోయింది ప్రియంవద ఒక్క క్షణంపాటు ఆ మరుక్షణమే ఆమెకు చిదంబరం వేసే జోక్సు గుర్తుకొచ్చాయి ఆ జోకుల్లో మరో జోక్ అనుకుంది.

## 3

"అరడజను సిగరెట్లు యివ్వు" కళ్ళు కదుపుతున్న అబ్బులు ఒకసారి తల ఎత్తి చూసి. మళ్ళీ పనిలో మునిగిపోతూ. యధాలాపంగా అడిగాడు "ఏ బ్రాండ్?"


"ఆదేమిటి నా బ్రాండ్ మర్చిపోయావా! చాలాసార్లు తీసుకున్నానుగా!" నవ్వాడతను

కొంచెం కుతూహలంగా అతడ్ని చూశాడు అబ్బులు. గాగుల్స్ వెనగ్గా నవ్వుతున్నట్లున్న కళ్ళు. ముఖంమీద తారట్లాడుతున్న క్రీనీడలు... చాలాసార్లు తను చూసి బట్టలు వేసుకున్నాడతడు. "ఓహ్! ఆ నాగినిగారి యింటికొస్తుంటారు!" అని గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్స్ యిచ్చాడు అబ్బులు.

అది అందుకొని. నాగిని యింటివైపు అడుగులేస్తూ. అనుకొన్నాడతను "ఓ సాక్ష్యం!"

నాగిని ఇంటి తలుపు దగ్గరగా వేసివుంది. మెల్లిగా తలుపును నెట్టి. లోపలి గదిలోకి నడిచాడు. హంతకులకి కావలసిన తెలివితేటలు పుష్కలంగా వున్నవ్యక్తి అతను. హత్యలు అతని వృత్తి నాగినిని హత్య చేయటానికే అతను నియమించబడ్డాడు. అతని పేరు కేశవులు.

ఇల్లంతా గాఢాంధకారమయమై వుంది. మొదటి గదిలోని




రచయిత 'విపంచి'గా పాఠకులకు పరిచయమై. పది నెలలు కూడా పూర్తి కాలేదు అచ్చులో 13 కథలు చూసుకొన్నాను. మొన్న ఉగాది సస్పెన్స్ కథల పోటీకి "ఆంధ్రజ్యోతి" నుండి కన్సొలేషన్ ప్రైజ్ అందుకున్నాను. నా సాహిత్య జీవితంలో చెప్పుకోతగింది ఈ కాస్తే.

ప్రస్తుతం బి కామ్ ఫస్టియర్ డి.ఆర్. గోయంకా కాలేజీ (పెంటపాడు)లో చదువుతున్నాను అసలు పేరు టి.ఎన్.వి ఎల్.డి. ప్రసాద్.

ఆది నుండి నన్ను అధికంగా ప్రోత్సహిస్తున్న 'ఆంధ్రజ్యోతి' సంపాదక వర్గానికి మరోమారు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

విజేతలకి నా అభినందనలు.

సమయానికి ఫోటో సిద్ధంగా లేనందున. పంపలేకపోతున్నాను. మన్నించగలరు.

—'విపంచి'

విద్యుద్దీపాన్ని వెలిగించాడు. 'త్వరగా పని పూర్తి చేసుకొని వెళ్ళిపోవాలి' అనుకున్నాడు. కేశవులు. సిగరెట్‌ను కావాలనే నేల రాశాడు హర్షవర్ధన్ 'సైజు' బూట్లు తొడగటంతో కాస్త యిబ్బంది ఫీలవుతున్నాడతను. ఆ తర్వాత చాక్కాగుండీ అతిభద్రంగా తెంపాడు. కాలర్ దగ్గర కాస్త చింపి. నేలమీద పడేశాడు.

బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు. మంచంమీద పడుకుని వుందామె. ఆ పడుకోవటంలో ఏదో అస్తవ్యస్తం ... అసహజతా.... లైటు వెలిగించబోయి చప్పున ఆగిపోయాడు "తన పనికేమాత్రం అడ్డు తగలకూడదు"- గ్లవుజ్‌స్ తీసి చేతులకి తొడుక్కున్నాడు. మార్కెట్లో కొన్న 12 అంగుళాల కత్తితో నాగిని మంచం వైపు నడిచాడు కేశవులు. ఎత్తయిన గుండెల్లో కత్తి 'కసుక్కు'న దింపాడు. అతనూహించనట్లు ఒక్క రక్తపుచుక్క కూడా బయటికి చిమ్మలేదు. ఏ మాత్రం మూల్గులేదు. "తను పొడిచింది మనిషినా లేక దిండునా?" అన్న అనుమానం సహజంగానే జొరబడింది కేశవులు మనసులోకి.

లైటు వేసి. ఆ కాంతిలో కనిపించిన దృశ్యాన్ని చూసి. నివ్వెరబోయాడు. కేశవులు చంపింది మనిషినే. కాని... శవాన్ని చంపాడు. జాకెట్టు. చీర. అస్తవ్యస్తంగా వున్నాయి. ....ఏదో పెనుగులాట జరిగినట్లుగా ఆ శరీరంలో అక్కడక్కడా కనిపిస్తున్న రక్కులు .... మోము మీదికి దృష్టి మరలించిన కేశవులు ఉలిక్కిపడ్డాడు.

పంచదార పలుకులు ముఖమంతా విరజిమ్మబడి వున్నాయి. ఎక్కడినించి వచ్చాయో గండుచీమలు ముఖంమీదకి ప్రాకుతున్నాయి ముఖమంతా రక్తసిక్తమై వుంది.... ఎన్నో హత్యలు చేసిన కేశవులకి ఆ దారుణ దృశ్యాన్ని చూసేసరికి కడుపులో త్రిప్పినట్లయింది. "ఎవరు చంపారీమెని? వాడు నిస్సందేహంగా రాక్షసుడే! హే భగవాన్ శవానికెందుకింత చిత్రహింస?" కేశవులులోని మానవత్వం మేల్కొంది. గండుచీమలని అదిలించి. చేత్తో తొలగించబోయాడు. కొన్ని గండుచీమలు చకచకా అతడి

చేతిమీదకి ప్రాకాయి వాటిని వదిలించుకొనే వుద్దేశ్యంతో చేయి విదిలించాడు చప్పున ఆ చేతికున్న గ్లౌజ్ జారిపోయింది. వంగి. ఆ గ్లౌజ్‌ని తీసుకొని బయటికొచ్చేశాడు కేశవులు.

అతను బయటికెళ్ళిన పది నిమిషాలకి. ఓ దొంగ మెరుపులా నాగిని ఇంట్లోకి జొరబడ్డాడు. అయిదు నిమిషాలు గడిచేసరికి అతను తడబడుతున్న అడుగులతో. వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో బయటికొచ్చాడు. అతని చేతిలో ఆడవాళ్ళ హేండ్ బ్యాగ్ వుంది.

*  *  *  *

సరిగ్గా అదే సమయానికి—

నేలకి చాలా ఎత్తులో ఎగురుతున్న విమానంలో— తన ప్రక్కన కూర్చున్న 'చిన్ని'తో చెబుతున్నాడు రాజమల్లు "ఇంకేం భయం లేదు!" అతడి పెదవులపై నవ్విన నవ్వులో విషపు జీరలు లీలగా తొంగిచూశాయి.

*  *  *  *

"కాగల కార్యం గంధర్వులే తీర్చారు" ఎస్.టి.డి కాల్‌లో చెప్పాడు కేశవులు

"అంటే!" భాస్కరరావ్ గొంతులో ధ్వనించిన ఆశ్చర్యాన్ని గమనించి చిన్నగా నవ్వాడు. "ఇక మీకు బెడద లేదు. మీరిచ్చిన అడ్వాన్స్ 5 వేలుపోను ఇంకా నాకు అయిదువేలు రావలసి వుంది కాని నేను తీసుకోదల్చుకోలేను. ఎందుకంటే ముఖ్యమైన పాత్ర వహించింది ఆమె ప్రియుడు హర్షవర్ధన్. అతను మీకు అడ్డురాడు. గుడ్‌బై!"

అవతలివైపు భాస్కరరావ్‌కి ఆనందంతో ఎగిరి గంతు వెయ్యాలనిపించింది. ఆ మిగిలిన రాత్రి అతనికి నిద్రపట్టలేదు. అతని కళ్ళముందు నోట్లకట్టలు మెదిలాయి. కాని అతడి ఆనందం ఎంతో సేపు నిలవలేదు.

## 4

శవాన్ని మొట్టమొదట చూసింది - పాల మనిషి. పాల ప్యాకెట్ తెస్తూ తలుపు దగ్గరకేసి వుండటం చూశాడు. దొంగతనం జరిగిందనుకున్నాడు అతడు మొదటగా లోపలికి చూసి నిర్ఘాంతపోయాడు. గుండెల్లోకి జొరబడిన భయం గొంతులోకి ప్రవేశించి. కేక రూపంలో బయటకి వచ్చింది.

*  *  *  *

అడుగుజాడల ముద్రలను "ఎక్స్‌పర్ట్స్" చేత "ట్రేస్" చేయించాడు. ఆధారాలన్నింటిని తీసిజాగ్రత్త చేశాడు ఇన్‌స్పెక్టర్ ఇంద్రజిత్. ఫ్లాష్ కెమెరాలను "క్లిక్" మనిపిస్తున్నారు పోలీస్ ఫొటోగ్రాఫర్స్. ఇరుగు పొరుగు అంతా ఆసక్తిగా చూస్తున్నారు.


"పాపం! నాగిని యిలా చచ్చిపోయిందని తెలిస్తే ఆ హర్షవర్ధన్—" చిన్నగా గొణిగాడు ఓ పొరుగాయన ఆ మాటలు పాము చెవులవంటి ఇంద్రజిత్ చెవిన బడ్డాయి. చప్పున అతనివైపు నడిచి. అడిగాడు "హర్షవర్ధన్ ఎవరు?"

చెప్పక తప్పింది కాదు ఆ పొరుగాయనకి అతడు చెప్పింది వినగానే ఇంద్రజిత్ భృకుటి ముడివడింది. అతని కళ్ళల్లో అదో రకమైన ఆనందం చిందులేసింది.

*  *  *  *

"యూ ఆర్ అండర్ అరెస్ట్" ఇంద్రజిత్ మాటలకి వులిక్కిపడ్డాడు హర్షవర్ధన్. అప్పుడే వచ్చి యిలా పడుకున్నాడో. లేదో వెంటనే ఇన్‌స్పెక్టర్ ఇంద్రజిత్! ఎర్రగా వున్న కళ్ళు నులుముకొంటూ. అస్పష్టంగా గొణిగాడు "ఎందుకు?"

"ఎందుకా?" తీవ్రంగా చూశాడు ఇంద్రజిత్- "నాగినిని




హత్య చేసినందుకు. అక్కడ హంతకుడు నీవేనని నిరూపించే ఆధారాలు దొరికాయి".

షాక్ తిన్నాడు హర్షవర్ధన్. భూమండలమంతా గిర్రున తిరిగినట్లయింది. "నాగిని .. ని హత్య చేశారా?" నమ్మలేనట్లు అన్నాడు గద్గద స్వరంతో

హేళనగా నవ్వాడు ఇంద్రజిత్. "అద్భుతంగా నటిస్తున్నావ్!"

"నిన్న మధ్యాహ్నం ఆవేశంలో తొందరపడ్డ మాట నిజమే! కాని నా నాగినిని నేను చంపుకొంటానా? ఈ హత్య చేసింది నిస్సందేహంగా ఆ రాక్షసుడే.... రాజమల్లు!" ఆవేశంతో హర్షవర్ధన్ గొంతు వణికింది. "క్షమించండి ఇన్‌స్పెక్టర్‌గారూ! ఈ హత్య నేను చెయ్యలేదు రాత్రంతా.... నేను బాగా త్రాగి గొడవచేసినందుకు న్యూసెన్స్ కేస్ క్రింద ఒన్ టౌన్ స్టేషన్లో వుంచారు" తల దించుకొని. చెప్పాడతను.

తెల్లమొహం వెయ్యాల్సివచ్చింది ఇంద్రజిత్. ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో. బృందావన్ బార్‌లో వాకబుచేసి. హర్షవర్ధన్ చెప్పింది నిజమేనని నిర్ధారించుకొన్నాడు. కొత్తగా రంగప్రవేశం చేసిన ఈ రాజమల్లు ఎవరో అర్థంకాలేదు ఇన్‌స్పెక్టర్‌కి జుట్టంతా పీకేసుకోవాలన్న పిచ్చికోర్కె ఒకటి కలిగించడానికి కేస్ చూస్తుంటే. తల పట్టుకుని కూర్చుండిపోయాడు.

*  *  *  *

హర్షవర్ధన్ చెప్పిందంతా విని. చిన్నగా తలపంకించారు డిటెక్టివ్స్ ప్రహ్లాద్ అండ్ నమశ్శివాయ.

హర్షవర్ధన్ యిచ్చిన నాగిని ఫొటో కేసి చూసూ. అన్నాడు ప్రహ్లాద్. "హత్యాస్థలంలో ఆధారాలు సృష్టించాడంటే మీ మీద పగబట్టినవాడో. మీకు బాగా తెలిసినవాడో అయ్యుండాలి హంతకుడు. మీ బట్టలు అతనికి దగ్గరికి ఎలా వెళ్ళాయి? మనం ఈ 'వే'లో ఆలోచిస్తే. హంతకుడు దొరకవచ్చు."

కొద్ది సేపటికి అక్కడినుంచి వెళ్ళిపోయాడు హర్షవర్ధన్. అతను వెళ్ళిపోగానే ఆలోచనలో పడ్డారు డిటెక్టివ్ లిద్దరూ. హర్షవర్ధన్‌పై ఆధారాలు సృష్టించిన ఆ హంతకుడెవరు?

చప్పున మెరుపులాంటి ఆలోచన స్ఫురించింది నమశ్శివాయకి. ఏ హర్షవర్ధన్ బట్టలు ఆ హంతకుడు హర్షవర్ధన్ బట్టలేసే లాండ్రీ నుంచే తీసుకోవాలి అక్కడికి కెళ్ళి. తీగ కదిలించటం మంచిది" నమశ్శివాయ ఆలోచన వినగానే బయల్దేరాడు ప్రహ్లాద్ నమశ్శివాయతో. వారు అన్వేషిస్తున్న కేశవులు మటుకు సరిగ్గా

ఆ సమయానికి మృత్యువు ముఖద్వారం ఎదుట నిలబడ్డాడు.

* * * *

"నువ్వు చాలా తెలివిగలవాడవని నాకు బాగా తెలుసు కేశవులు! చాలా తెలివిగా... హత్య చేసి పంచదార జల్లింది నేనేనని తెలుసుకున్నావు. మనిద్దరిది ఒకటే కులం! హంతకులం అటువంటిది నువ్వు తొలిసారిగా నీకనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకున్నావు. అందుకే.... నేను నిన్ను బ్రతకనివ్వదల్చుకోలేదు" క్రూరంగా నవ్వుతూ, కేశవులుతో చెప్పాడతను.

కేశవులు ఒక్క క్షణం విద్యుత్ ఘాతం తగిలినవాడిలా నిలబడిపోయాడు ఆ హత్య గురించి ఆలోచించడం.... అనుమానించటం....అంతా యాదృచ్ఛికంగా జరిగిపోయింది. హంతకుడెవరో తెలిసినంత మాత్రాన తనకికలిగే ప్రయోజనం ఏ మాత్రం లేదు. తొందరపడి.....నోరు జారి .. అక్కడే తను తప్పుచేశాడు. కేశవులు ఆలోచనలు పూర్తికాలేదు.

హంతకుడి బూటు కాలు విసురుగా వచ్చి, కేశవులి పొత్తికడుపుని తాకింది. బాధతో మూల్గుతూ, చటుక్కున తూలి, నేల మీద పడ్డాడు. అరవటానికి నోరు తెరిచాడు. బూటు కాలు సూటిగా నోరు మీద పడింది. రెండు చేతులుపయోగించి బూటు కాలిని నోటి మీద నుంచి తొలగించబోయాడు. రెండో బూటు కాలు కేశవులి మెడ మీద పడింది. గట్టిగా బూటుని అదిమాడు హంతకుడు. కేశవులి కనుగుడ్లు బయటకి పొడుచుకొచ్చాయి. ముక్కు నుంచి నోటి నుండి ఎర్రటి రక్తం. ధారలుగా కారసాగింది. ఛాతీమీద బూటు కాలేసి మరింత గట్టిగా అదిమాడు. లోపలెక్కడో ఎముక విరిగిన చప్పుడు— విపరీతమైన బాధతో ఆఖరి శ్వాస తీసుకున్నాడు కేశవులు.

దొంగను దొంగే పడతాడన్న సామెతని నిజం చేసే ప్రయత్నంలో, ఎంతో మంది ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా తీసిన కేశవులు దారుణాతి దారుణంగా ప్రాణాలు పోగొట్టుకున్నాడు.


## 5

బాంక్ నుంచి బయటపడ్డాడు చిదంబరం. అతని కుడిచంకలో ఆకుపచ్చటి లెదర్ బ్యాగ్. ఆ బ్యాగ్‌లో వున్న 'కట్ట'లు గుర్తుకొచ్చే సరికి, ఆనందంతో చిదంబరం ముఖం చేటంత అయ్యింది. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఓ కథ తాలూకు పారితోషికం యాభై రూపాయలు చెక్ రూపంలో వచ్చాయి. 'క్యాష్' చేసుకుని, బ్యాంక్ నుంచి బయటపడ్డాడు.

చిదంబరానికి ప్రపంచాన్ని జయించినంత ఆనందంగా వుంది. జేబులో ఆ కాస్త డబ్బులు వుండేసరికి ఆ హుషారులో ఈలపాట ప్రారంభించాడు. మధ్యమధ్యలో సెకనుకోమారు 'లెదర్ బ్యాగ్'కేసి చూసుకుని, మురిసిపోతున్నాడు.

చిదంబరం వాలకం ఓ దొంగగారిలో ఆసక్తి రేకెత్తించింది. చిదంబరం బాంక్ నుంచి బయటకు రావటం, లెదర్ బ్యాగ్ కేసి చీటికీ మాటికీ చూసుకోవటం అతడిలోని అనుమానాన్ని రెట్టింపు చేసింది. 'చూస్తుంటే పసందైన కేస్‌లా వుంది' అనుకున్నాడు. చిదంబరాన్ని ఫాలో అయ్యాడు. సరిగ్గా ఆ సందు మలుపు దగ్గరకొచ్చే సరికి, ఆ దొంగకి అదును దొరికింది. చటుక్కున చిదంబరం చంకలోని, లెదర్ బ్యాగ్ లాక్కొని పరుగు లంకించుకొన్నాడు. క్షణంలో జరిగిపోయిందా సంఘటన.

చిదంబరం ఈలపాట కాస్త ఏడుపు రాగంలోకి మారిపోయింది. గొల్లుమనేసరికి రోడ్డుమీద పోతున్న జనమంతా అతడి చుట్టూ మూగారు. "అయ్యో! పాపం! ....దొంగ వెధవలు ఎక్కువై పోతున్నారు... పోలీస్ కంప్లెయింట్ యివ్వండి.... "తమ




కొచ్చినన్ని రకాలుగా సానుభూతి చూపించారు జనం.

ఇంతలో ఓ పెద్దమనిషి అడిగాడు. "ఎంత డబ్బేమిటండీ పోయింది?"

"డబ్బా!! ఛీ.... అది పోయినా నేనింత బాధపడేవాణ్ని కాదు. అయినా ఏ తెలుగు రచయిత దగ్గరైనా డబ్బులుండటం మీరెప్పుడైనా చూశారా? విన్నారా?? నా కథలండీ బాబూ!.... కథల కట్ట!! పోస్ట్ చేద్దామని.... అందులో నా డిటెక్టివ్ కథ కూడా వుంది. ఆ దొంగ నా డిటెక్టివ్ కథ కాపీ కొట్టేసి, పోటీకి పంపించేస్తాడేమోనన్న బాధతో నేనంటే జోకు లేస్తున్నారు..... జోకులు ?" తన కడుపుమంటంతా బయటపెట్టాడు చిదంబరం.

ఆ పెద్దమనిషి వదనం పద్మంలా ఆనందంతో వికసించింది "ఆహా! నేడెంత సుదినం!" ఎన్ని కథలు పోయాయో కనుక్కొని మరీ, సదరు పెద్దమనిషి తన ఆనందాన్ని ప్రకటించాడు. "పాతిక కథలంటే....ఓహోహో ! పండుగే ! తగ్గిందే తగ్గుడు" అనుకొంటూ వెళ్ళిపోయాడు.

వళ్ళు మండిపోయింది చిదంబరానికి తనకథలు దొంగోడు ఎత్తుకెళ్ళిపోతే, ఈ పెద్ద మనిషికి పండుగా ? ప్రక్కనున్న వ్యక్తి కేసి తిరిగి అడిగాడు చిదంబరం "ఎవరతను?"

వెంటనే సమాధానం వచ్చింది ఆ ప్రక్కతని దగ్గరునుంచి. "ఆయనో ప్రముఖ వారపత్రికకి సబ్— ఎడిటర్!"

ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, ఆ మరుక్షణమే చిదంబరానికి తన డిటెక్టివ్ కథ, బహుమతి మొత్తాలు గుర్తుకొచ్చాయి.

* * *

"అదీ కథ!" నిట్టూర్పు విడుస్తూ అన్నాడు నమశ్శివాయ. హర్షవర్ధన్ దగ్గరకెళ్ళి అతడి దగ్గరనుంచి లాండ్రీ షాపు అడ్రస్ తెలుసుకొని, అక్కడ ఎంక్వయిరీ చేశాడు. ఓ గంటసేపు తంటాలుపడితేగాని వారికి కావలసిన వివరాలు దొరకలేదు. కేశవులనే రౌడీ బట్టలుతికే చాకలిని బెదిరించి, ఆ బట్టలు తీసుకెళ్ళినట్లు.

"అయితే మన తదుపరి కార్యక్రమం కేశవుల్ని వెదకటమన్న మాట" అన్నాడు ప్రహ్లాద్.

"అవును! ఆ కేశవుల్ని కదిపితే చాలు!! అయినా అతడికి హర్షవర్ధన్‌పై ఆధారాలు సృష్టించడంవల్ల కలిగే ప్రయోజనమేమిటి? ఇది అర్థం కావటంలేదు" చెప్పాడు నమశ్శివాయ.

"ఇంకో విషయం మర్చిపోతున్నావు శివా!" ఉన్నట్టుండి గా నవ్వి ఆ విషయమేమిటో చెప్పాడు ప్రహ్లాద్ " ఇందాక స్టేషన్‌కి ఫోన్ చేసి, పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ తెలుసుకొన్నాను. హత్య జరిగింది

సరిగ్గా తొమ్మిది పదకొండు గంటల మధ్య. అక్కడికి హర్షవర్ధన్-ఐమీన్ కేశవులు వచ్చింది 11 గంటలకి అని కిళ్ళీ కొట్టతని సాక్ష్యముంది. అంతేకాక కత్తిపోటుతో హత్య చెయ్యబడలేదు. ఊపిరాడక చచ్చిపోయింది. పైగా హత్యకుముందు బలాత్కారం చెయ్యబడి. నేననుకోవటం బహుశా కేశవులు హర్షవర్ధన్‌గా వెళ్ళి. హత్య చెయ్యబోయే సమయానికి నాగినిమరణించింది."

ప్రహ్లాద్ కేసి మెచ్చుకోలుగా చూశాడు నమశ్శివాయ. ఇంతలో టెలిఫోన్ మోగింది. కూర్చున్న చోటునుంచి లేచి. గది మూలగా వున్న టెలిఫోన్ కేసి నడిచాడు ప్రహ్లాద్. అవతలి వైపు ఫోన్ చేసింది హర్షవర్ధన్. "ప్రహ్లాద్‌గారూ. ప్లీజ్! వెంటనే హాస్పిటల్‌కి రండి!" ఆత్రుత నిండిన స్వరంతో చెప్పాడు. ఎందుకో. ఏమిటో కనుక్కునే లోపలే ఫోన్ డిస్‌కనెక్టయ్యింది.

"శివా! నువ్వు కేశవులి దగ్గరకెళ్ళు. హర్షవర్ధన్ ఎందుకు ఫోన్ చేశాడో నేను కనుక్కొస్తాను" బయటికి బయల్దేరుతూ చెప్పాడు ప్రహ్లాద్ ప్రహ్లాద్ వెళ్ళిన వెంటనే నమశ్శివాయ మోటార్ బైక్ 'క్రిమినల్ క్రీచర్స్' ఎక్కువగా నివసించే పేట వైపు దూసుకుపోయింది.

* * * *


"కేశవులుండేది ఎక్కడో కాస్త చెప్తారా!" మర్యాదగా అడిగాడు నమశ్శివాయ ఆ పేటలో కనబడిన మొట్టమొదటి వ్యక్తిని చూడగానే.

ఆ వ్యక్తి కనుబొమలు పైకి లేచాయి. కళ్ళల్లో ఏదో భావం ఒక్క సెకను కదలాడి మాయమైపోయింది. "నాకు తెలీదు. ఇంతకీ మీరెవరు!" ఆ వ్యక్తి పైకి రఫ్‌గా కనిపిస్తున్నప్పటికి అతని స్వరం మృదువుగనే వుంది.

"పనుంది" అంటూ ముందుకి నడిచాడు నమశ్శివాయ. నమశ్శివాయ వెళ్ళుతున్న వైపుకి తీక్షణంగా చూశాడతను.

* * *

అటూ-ఇటూ చూశాడు నమశ్శివాయ. ఎవ్వరూ తనని పట్టించుకోవటం లేదు. ఆ ఇల్లే మిగిలిన పేటకి దూరంగా విసిరేసినట్లుందో లేక మిగిలిన పేటే ఆ యింటికి దూరంగా వుందో కాని కేశవులి యిల్లు మటుకు వొంటరిగా వుంది. రెండు నిముషాలు ప్రయత్నించే సరికి కేశవులి యింటి తాళం కప్పవూడి. అతని చేతిలోకొచ్చింది.




ముందు గదిలో మడత మంచం. దండెంమీద వ్రేలాడేసిన బట్టలు. రెండు ట్రంకు పెట్టెలు వున్నాయి.

ఆ ట్రంకు పెట్టెలు వెదకసాగాడు. అడుగునున్న ట్రంక్ పెట్టెలో కనిపించింది ఎర్రటి నోట్ బుక్. గబగబా పేజీలు త్రిప్పాడు నమశ్శివాయ. ఏవేవో పేర్లు. అడ్రసులతో నిండిపోయిందా నోట్‌బుక్. ఆఖరి పేజీల్లో దొరికింది వాళ్ళకి కావలిసింది. ఆఖరు పేజీకి రెండు. మూడు పేజీల ముందు రాసి వుందది. "నాగిని. 2-5 8/13. కృష్ణదేవరాయ కాలనీ "హర్షవర్ధన్" ఇంటి అడ్రస్. "మధు లాండ్రీ షాపు". గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్లు". "బూట్ సైజు '8'-నమశ్శివాయ కళ్ళు ఆ అక్షరాల వెంబడి వేగంగాపరుగుతీశాయి. ఒక్షణం తర్వాత అనుకున్నాడు ఆ పేరుకేసి చూస్తూ. "ఈ హత్యలోకి మరో పాత్ర వచ్చింది."

ఆ పేరు భాస్కరరావ్! పేరు ప్రక్కనే అడ్రస్ వ్రాసి వుంది.

ఆ ఎర్ర నోట్‌బుక్ జేబులోపెట్టుకుని. రెండోగదిలోకి నడిచాడు నమశ్శివాయ. అతడి అడుగుల చప్పుడుకి ఎలుకొకటి బెదిరి 'కిస్‌కిస్' మంటూ పరుగు తీసింది మట్టినేల కావటంతో చిత్రమైన వాసన వేస్తూంది. కిటికీలోనుంచి సన్నని వెలుగు దూసుకొచ్చి ఆ మట్టినేల మీద పడుతుంది. గది గోడల మీద గూడు కట్టుకొంటున్న సాలీళ్ళని చూసూ. గది మధ్యలోకి వచ్చాడు. అప్పుడు సరిగ్గా అతడు వూహించినది జరిగింది.

నమశ్శివాయ ఎడమకాలు ఏదో గోతిలో పడినట్లుగా ఆ మట్టి నేలలోకి కూరుకుపోయింది. అప్పుడే కప్పివేయబడ్డ మట్టి చెల్లాచెదురయ్యింది. నమశ్శివాయ కాలు ఎంతో అడుక్కిపోకుండానే మధ్యలో ఆగిపోయింది అతడి కాలుఆగిన ప్రదేశం-కేశవులి నిర్జీవ శరీరం!

* * * *

"నో! నా నాగిని కాదు" హాస్పిటల్ గోడలని తాకేలా అరిచాడు హర్షవర్ధన్. "శవం మెళ్ళో మంగళ సూత్రం వుంది. నాగినికింకా పెళ్ళి కాలేదు. ఈ చచ్చిపోయింది వేరెవరో!! నా నాగిని కాదు."

ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు ప్రహ్లాద్. అతనిలో అనుమానం మొలకలెత్తింది.

* * * *

కేశవులి శవాన్ని పోస్ట్‌మార్టమ్‌కి తరలించడం జరిగిపోయింది. ఆ తర్వాత స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఇంద్రజిత్‌తో అన్నాడు నమశ్శివాయ. "ఇదో కొత్త మలుపు! కేశవులి హత్యకు. రాత్రి జరిగిన హత్యకు నిస్సందేహంగా దగ్గరి సంబంధముంది." ఓ క్షణమాగి. మళ్ళి చెప్పాడు "కేశవులు కిరాయి హంతకుడు! భాస్కరరావ్ అనే అతను కేశవులు చంపవలసిన మనిషో లేక నాగినిని చంపడానికి నియమించిన వ్యక్తో...ముందుతేల్చుకోవాలి!"

## 6

చిదంబరం చీకటిగా వున్న గదిలో కూర్చుని వున్నాడు. అతని మనసంతా చెప్పలేని దిగులుతో నిండిపోయింది. మాటిమాటికి "డిటెక్టివ్ కథ" గుర్తుకొస్తుంది.

ఇంతలో తలుపు చప్పుడయింది. "వెళ్ళి తలుపు తెర్చేసరికి గుమ్మంలో నిలబడి వున్నారు ప్రహ్లాద్, నమశ్శివాయ." ఆఫీసుకి రెండుసార్లు వచ్చావట!ఏమిటీ సంగతి!!అలా వెళ్తూ కనుక్కొందామని" గుమ్మంలో అడుగుపెడుతూనే అన్నాడు ప్రహ్లాద్.

"ఏం చెప్పను బ్రదర్స్ నా సర్వస్వం దొంగలపాలయింది మీరేదైనా డిటెక్షన్ చేసి నాకు సహాయపడతారేమో అనే ఆశతో

మీకోసమొచ్చాను" అంటూ మొదలుపెట్టి అంతా చెప్పాడు చిదంబరం.

విని. నవ్వాడు నమశ్శివాయ "డోంట్ వర్రీ చిదంబరం! తెలిసి తెలిసి దగ్గరుంచుకుంటారా నీ కథల్ని? ఆ కథలు చదివిన మరుక్షణం భయంతో అగ్గగ్గలాడిపోతూ 'బాబ్బాబూ! ఇక చస్తే దొంగతనం చెయ్యను జన్మలో. బుద్ధితక్కువై పొరపాటున తీసుకెళ్ళాను' అంటూ నీ కథలు నీకప్పగించకపోతే చూడు!" అన్నాడు.

అతని మాట కాస్త తేడాతో మరో అరగంట తర్వాత నిజమైంది. ప్రహ్లాద్. నమశ్శివాయల కళ్ళెదుటే ఆ సంఘటన జరిగింది

"సార్! నన్ను క్షమించండి!! నన్ను ప్రమాదం నుంచి కాపాడండి సార్!!!" అంటూ చిదంబరం ఎదుటికి వచ్చాడా దొంగ అతని చేతిలో చిదంబరం లెదర్ బ్యాగ్. మరొకరి హేండ్ బ్యాగ్ వున్నాయి.

నిజంగానే షాక్ తిన్నారు ఆ గదిలోని ముగ్గురూ. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోవటానికి చాలాసేపు పట్టింది

"నేనా హత్య చెయ్యలేదు సార్! అనవసరంగా నా శీలాన్ని శంకించకండి! జస్ట్.... హేండ్‌బేగ్ ఒకటే దొంగిలించాను" గడగడా వణికిపోతూ అన్నాడతను

ఏమీ అర్థం కాలేదు చిదంబరానికి ఓ అయిదు నిమిషాలు ప్రయత్నిస్తే వచ్చింది సమాధానం. ఆ దొంగ రాత్రి కృష్ణదేవరాయ కాలనీలో నాగిని ఇంట్లోకి దొంగతనానికి వెళ్ళాడు. అక్కడి శవాన్ని చూసి బెంబేలెత్తినప్పటికి "కర్తవ్యం ముఖ్యం" అనుకొంటూ. హేండ్ బేగ్ దొంగిలించేశాడు మధ్యాహ్నం చిదంబరం దగ్గర కొట్టేసిన కథల కట్టలో వున్న "చస్తేనే బ్రతుకుతావ్!" చదివాడు "ఆ కథలో హీరోయిన్‌కి ఫోన్ కాల్ వస్తుంది. రాత్రి పదకొండు గంటలకి హత్య చెయ్యబడుతుంది. ఆ సమయానికే ఓ దొంగ యింట్లోకి జొరబడి. విలువైన వాటిన న్నింటిని ఎత్తుకెళ్ళిపోతాడు. దొంగే హత్య చేశాడు. అనుకుంటారందరూ." చిదంబరం కథ చదివి. బెంబేలెత్తిపోయాడు ఆ దొంగ.

"ఇంతవరకూ ఎన్నో దొంగతనాలు చేశావు!" ఆ దొంగ ఎందుకంత సులభంగా భయపడిపోయాడో అని ఆలోచిస్తూ. అడిగాడు నమశ్శివాయ.

"దీంతో కలిపి మూడు" ప్రాంప్ట్‌గా చెప్పాడు దొంగ.

ఆ తర్వాత అడిగాడు చిదంబరాన్ని అతని కథకు ఇన్‌స్పిరేషన్ ఏమిటని.

అప్పుడు చెప్పాడు చిదంబరం— రాత్రి తను ప్రహ్లాద్. నమశ్శివాయల ఆఫీసులో కూర్చోవటం నాగిని రావటం.... "ఆమె కొడుకుని ఎవరో కిడ్నాప్ చేశారు. పదకొండు గంటలకల్లా ఆమె ఆత్మహత్య చేసుకొంటే. కొడుకుని విడిచిపెడతామన్నారట కిడ్నాపర్స్".

చిదంబరం చెప్పింది విని. నిర్ఘాంతపోయారు ప్రహ్లాద్. నమశ్శివాయ "నాగినికి పెళ్ళికాలేదసలు. ఆమెకెవ్వరూ లేరని అన్నాడు హర్షవర్ధన్. మరామెకు ఎక్కడ్నుంచి కొడుకొచ్చాడు? ఆ కిడ్నాపరే నాగినిని హత్య చేశాడా? హత్య చేసేవాడైతే. ఆత్మహత్య చేసుకోమని బెదిరిస్తూ. ఫోన్ కాలెందుకు చేస్తాడు?" ఆలోచనల అలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి.

వారి సందేహాలని మరింత సందిగ్ధంలోకి. సంక్షోభంలోకి నెట్టివేసే నిజం మరొకటి వారికి తెలిసింది— దొంగ తెచ్చి యిచ్చిన హేండ్‌బేగ్‌లో "హోటల్ విలాస్" రూమ్ 'కీ'.



'సరస్వతి' అనే ఆవిడ పేరుతో హోటల్ అడ్వాన్స్ పేమెంట్ బిల్. డబ్బులున్నాయి. సరస్వతి ఎవరు?

* * *

"సరస్వతి!! జస్టే మినిట్....' అంటూ రిజిస్టర్ చూసి. చెప్పింది రిసెప్షనిస్ట్ "రెండు రోజుల క్రితం ఈ హోటల్‌కి ఆమె తన కొడుకుతో వచ్చింది. నిన్నరాత్రి బయటికెళ్ళింది. కొడుకుని రూమ్‌లో వొదిలేసి. మళ్ళీ తిరిగి రాలేదు ప్రొద్దున్న ఆ కుర్రాడేమైపోతాడేమోనని భయపడి. డూప్లికేట్ 'కీ'తో తెరచి చూస్తే. ఆ సరస్వతి కొడుకు లేడు!"

కళ్ళు మూసుకొని. ఆలోచించాడు ప్రహ్లాద్. నుదురు మీద వేలితో చిన్నగా కొట్టుకున్నాడు– ఫ్లాష్ మెరిసింది. "ఆమె ఎవరికైనా ఏదైనా ఫోన్ కాల్ చేసిందా?" అన్నాడు.

"యస్!"అని ఫోన్ నంబర్ చెప్పింది రిసెప్షనిస్ట్.నమశ్శివాయ వైపు తిరిగి. అతనితో చెప్పాడు ప్రహ్లాద్. "బహుశా ఆ ఫోన్ నంబర్ నాగిని ఎదురింటివాళ్ళదవుతుంది. కనుక్కో."

అతని అంచనా ఏ మాత్రం తప్పలేదు.

* * * *

"అంటే సరస్వతి కిడ్నాపరా...." ప్రహ్లాద్‌కేసి పరీక్షగా చూస్తూ అడిగాడు నమశ్శివాయ.


"అవును! నాగిని ఎందుకో కొన్ని కారణాలవల్ల తనకొడుకుని దూరంగా వుంచింది. ఆమె కొడుకుని కిడ్నాప్ చేసింది సరస్వతి. సరస్వతి కోరిక నాగిని చచ్చిపోవటమే నాగిని చచ్చిపోవటంవల్ల సరస్వతికి ఏదో ప్రయోజనముంది ఆప్రయోజనం ఆస్తి. డబ్బు. అడ్డు తొలగిపోవటం ..." చెబుతూ చప్పున ఆగిపోయాడు ప్రహ్లాద్. "ఇక్కడే....ఇక్కడే ఏదో క్లూ వుంది" చిన్నగా గొణిగాడు.

"ఆ సంగతలా వుండనియ్యి ప్రహ్లాద్! చనిపోయింది నాగిని కాదంటున్నాడు హర్షవర్దన్ అయితే హతురాలు సరస్వతి కావచ్చు.హత్య చేసింది నాగిని అనుకోవటానికి ఆస్కారంలేదు. ఎందుకంటే హతురాలు హత్యకంటే ముందు 'రేప్'చెయ్యబడింది. ఎవరు హత్యచేసినట్లు? నాగిని కొడుకేమయ్యాడు?? ముందు వీటి గురించి ఆలోచించు" అన్నాడు నమశ్శివాయ

"సరస్వతే హతురాలని ఎందుకనుకొంటున్నావ్?"

"శవానికి కొస్త దగ్గరగానే హేండ్‌బేగ్ పడివుంది. శవం గుర్తించబడటం హంతకుడికి యిష్టం లేదు. అందుకే పంచదార వెదజల్లాడు...." నమశ్శివాయకి అడ్డుపడుతూ అరిచాడు ప్రహ్లాద్.




"దొరికాడు! హంతకుడు దొరికాడు!" ఉద్వేగంతో అతని కంఠం వణికింది.

## 7

"నాగినీ! రిజిస్ట్రార్‌కి దరఖాస్తు చేశాను. ఇంకో నాలుగు వారాల్లో మనం దంపతులవుతాము" ఆప్యాయతను అరువు తెచ్చుకొన్న స్వరంతో అన్నాడు రాజమల్లు.

నాగిని ఏం మాట్లాడలేదు–ఆలోచిస్తూంది.తను తీసుకొన్న నిర్ణయం మంచిదా కాదా? మళ్ళీ జీవితంలో రెండోసారి తప్పు చేయబోతుందా? అప్పుడు....యిలాగే— తొందరపడింది. కన్నతండ్రిని కాలదన్ని. రాజమల్లుని నమ్మి వచ్చేసింది. ఉన్నట్లుండి ఓ రోజున మాయమైపోయి. మళ్ళీ యిప్పుడు ప్రత్యక్షమయ్యాడు. ఎంతకాదనుకొన్నా రాజమల్లు తన 'చిన్ని'కి తండ్రి....

ఆమె ఆలోచనలకి అడ్డుపడుతూ. చిన్నగా దగ్గాడు రాజమల్లు నాగిని అతనికేసి చూసింది. "మీ నాన్నగార్ని చూడటానికి వెళ్దామా?" (నాగిని తండ్రి మరణించి. చాలా కాలమైందని రాజమల్లుకి బాగా తెలుసు. తెలిసే అబద్ధమాడుతున్నాడు)

అలాగేనన్నట్లు తలాడించింది నాగిని అయిదేళ్ళ'చిన్ని'ని తీసుకుని బయల్దేరారు రాజమల్లు. నాగిని. (రాజమల్లు టెలిఫోన్ బూత్ సుంచి 'సరస్వతి'ని చూసిన మరుక్షణం ఆమెకి తెలియకుండా ఆమెని అనుసరించాడు: 'సరస్వతి 'చిన్ని'ని హోటల్ రూమ్‌లో వొదిలేసి వెళ్ళిపోయిన తర్వాత. కొద్దిసేపు కష్టపడి. చిన్నిని తప్పించాడు రాజమల్లు. అంతకు ముందే డిటెక్టివ్‌కి ఆఫీస్ దగ్గర్నుండి తిరిగొస్తున్న 'నాగిని'ని తనుండే హోటల్ చేర్చాడు. 'చిన్నిని. నాగినిని తీసుకొని ఆ రోజు రాత్రే ప్లేనులో వైజాగ్ వచ్చారు)

* * *

నాగినిని చూడగానే వులిక్కిపడ్డాడు భాస్కరరావ్. 'దయ్యమేమో' అన్న అనుమానం కలిగిన వెంటనే భయం పుట్టుకొచ్చిందతనికి. కాని ఆమె ప్రక్కనే వున్న రాజమల్లుని. చిన్నిని చూసి నాగిని దయ్యం కాదని నిర్ధారించుకొన్నాడు అయినప్పటికీ వెన్నులో ఏదో సన్నని వణుకు ...తన భావాలన్నింటిని అణిచివేసుకొని. మోము పైకి చిరునవ్వు అద్దెకు తెచ్చుకుని సాదరంగా లోపలికి ఆహ్వానించాడు. రామ్మా నాగినీ లోపలికి రా! నాన్న బ్రతికుండగా రాలేకపోయావు? ఇన్నాళ్ళకి ఈ చిన్నాన్నని చూదామనుకొని వచ్చావా?"

తెల్లగా పాలిపోయింది నాగిని వదనం "నాన్న..నాన్న చచ్చిపోయాడా?" ఆమె పెదవులు అదిరాయి. కళ్ళవెంబడి నీటిబొట్లు టపటపా నేలరాలాయి

"అవునమ్మా! లక్షల ఆస్తిని నాకప్పగించి నీమీది దిగులుతో మరణించాడు" కృత్రిమ విచారాన్ని అభినయిస్తూ చెప్పాడు

భాస్కరరావ్.

మరో అరగంట గడిచింది. నాగినితో ఓపెపు మాట్లాడుతున్నప్పటికి భాస్కరరావ్ మెదడులో దురాలోచనలు చెలరేగుతూనే వున్నాయి. ఎవ్వరూ లేరు ఆ చుట్టు పక్కల. మూడు బుల్లెట్లు ! అంతగా గురి తప్పితే అరు !! ఇప్పుడే.... ఈ పీడ వదిలించుకుంటే ఆ తర్వాతేదో చూడొచ్చు.... నిమిషాలు గడుస్తున్నకొద్దీ భాస్కరరావు బుద్ధి వికృతరూపం దాల్చసాగింది. లాల్చీ జేబు నుంచి అతి నెమ్మదిగా సైలెన్సర్ రివాల్వర్ తీశాడు. వణుకుతున్న చేతులతో ట్రిగ్గర్ నొక్కాడు మెరుపు కంటే రెట్టింపు వేగంతో భాస్కరరావుని ఎదుర్కోవడానికి ముందుకు కదిలాడు. రాజమల్లు. సరిగ్గా అతనా ప్రయత్నంలో నాగినికి. భాస్కరరావ్‌కి మధ్య అడ్డొచ్చాడు. "టుష్ !" మంటూ దూసుకుపోయిన బుల్లెట్ రాజమల్లు ఛాతీలో రంధ్రం చేసింది. రక్తం వెల్లువలా బయటికొచ్చింది.

"అదే సమయానికి తలుపులు తెరుచుకున్నాయి గుమ్మంలో నిలబడి వున్నారు డిటెక్టివ్స్ ప్రహ్లాద అండ్ నమశ్శివాయ చేతిలో రివాల్వర్స్‌తో "డోన్ట్ మూవ్ మిస్టర్ భాస్కరరావ్" పిడుగులా ధ్వనించింది ప్రహ్లాద్ మాట.

నిశ్చేష్టుడై నిలబడిపోయాడు భాస్కరరావ్.

"సారీ నాగినీ! ఆస్థికోసమే....నిన్ను పెళ్ళి....చే....సు....కొం..." అంతవరకే వినిపించాయి రాజమల్లు మాటలు ఆపై అతడు మరణించాడు.

## 8

సరిగ్గా ఈ సంఘటన జరిగిన నెల రోజులకి—

హర్షవర్ధన్. నాగిని యిచ్చిన విందు భోజనానికి హాజరై తిరిగొస్తున్న ప్రహ్లాద్. నమశ్శివాయలకి మార్గమధ్యంలో కనబడ్డాడు చిదంబరం "నాగిని కేస్‌గూర్చి కాస్త చెప్పండి బ్రదర్స్. కథ వ్రాసుకుంటాను" అని అడిగాడు.

నవ్వి.చెప్పాడు నమశ్శివాయ. "నాగిని లక్షాధికారి కూతురు. రాజమల్లుని ప్రేమించి గర్భవతిఅయ్యింది. ఆ తర్వాత రాజమల్లు అడ్రస్ లేకుండా పారిపోయాడు నాగిని కొడుకుని కని. వేరే వూళ్ళోవుంచింది. తనకిపెళ్ళి కాలేదని అబద్ధమాడింది. హర్షవర్ధన్ ఆమెను ప్రేమించాడు వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకునే తరుణంలో రాజమల్లురంగప్రవేశంచేశాడు నాగినితండ్రిమరణిస్తూనాగిని పేరలక్షల ఆస్థి వ్రాసిపోయాడు. ఆ ఆస్థి కోసమే నాగినిదగ్గరకి మళ్ళీచేరాడు రాజమల్లు రాజమల్లుకి అంతకుముందే పెళ్ళయింది అతని భార్య సరస్వతి భర్త నాగినికి దగ్గర కావాలనుకోవడం సహజంగానే స్త్రీ అయినఆమె సహించలేకపోయింది. నాగినికొడుకుని కిడ్నాప్‌చేసి. నాగినిని బెదిరించింది. ఆ తర్వాత నీకు తెలిసిందేగా!"

"అంటే సరస్వతిని చంపింది. రాజమల్లా?"

"కాదు! సరస్వతి హోటల్లో చిన్ని లేకపోవటంతో కిరాయి రౌడీ అయిన 'వెంకటేశ్వర్లు'తో మాట్లాడి. అతడితోబాటు నాగిని యింటికెళ్ళింది. అక్కడ నాగిని లేదు. వెంకటేశ్వర్లు సరస్వతి అందంచూసి. మతిపోగొట్టుకొని. బలాత్కారంచేసి. చంపేసాడు. ముఖం ఆనవాలు ఎవరికీ తెలియకుండా పంచదార జల్లాడు. ఈ హత్య గూర్చి తెలుసుకున్న కేశవులని కూడా వెంకటేశ్వర్లే చంపాడు. పంచదారడబ్బా మీదవున్న వేలిముద్రలబట్టి. పోలీసులకి పాత అతిధి అయిన వెంకటేశ్వర్లు సులభంగా దొరికిపోయాడు" చెప్పటం ముగించాడు నమశ్శివాయ.

"ఓకే! అయితే కథ వ్రాసి పోస్ చేసేస్తాను" అంటూ హుషారుగా బయల్దేరబోయిన చిదంబరాన్ని ఆపి. చెప్పాడు ప్రహ్లాద్. "చిదంబరం! ఓ సంగతి గుర్తుంచుకో. ఈ కథకి హీరోలం మేముకాదు హర్షవర్ధన్!"

